ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 19.11.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పీఎం కిసాన్ పథకం 21వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కోయంబత్తూరులో విడుదల చేశారు. ఈ పథకం కింద దేశ వ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు సుమారు 18 వేల కోట్ల రూపాయలు జమ కానున్నాయి.

2. రాష్ట్రంలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వివిధ వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

3. దళిత, గిరిజన, ఆదివాసీ అమాయకులను రెచ్చగొట్టి , నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లే వారి చావులకు కూడా బాధ్యత వహించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

4. ధాన్యం కొనుగోళ్లు రాష్ట్రంలో వేగంగా , సజావుగా కొనసాగుతున్నాయని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

**EVE PM - PM KISAN**

తమిళనాడులోని కోయంబత్తూరులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు PM-KISAN పథకం 21వ విడత నిధుల ను విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది రైతులకు మద్దతుగా 18 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను విడుదల చేశారు. కోయంబత్తూరులో

జరిగిన దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సులో ప్రధానమంత్రి ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ ... దేశం సహజ వ్యవసాయంలో ప్రపంచ కేంద్రంగా మారు సంతరించుకుంటోంద ని, దాని జీవవైవిధ్యం కొత్త రూపుదిద్దుకుంటోందని ఆయన అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులు 10 లక్షల కోట్ల రూపాయల ప్రయోజనాలను పొందారని ఆయన అన్నారు.

NSD

**నరేంద్రమోదీ**

ఆంధ్రప్రదేశ్‌లోని పుట్టపర్తిలో ఈరోజు జరిగిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్నారు. శతజయంతి సందర్భంగా , ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుతో కలిసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జీవితం, బోధనలు, శాశ్వత వారసత్వాన్ని గౌరవించే ప్రత్యేక స్మారక 100 రూపాయల నాణెం , ప్రత్యేక తపాలా బిళ్ళలను ఆయన విడుదల చేశారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ , భారతీయ నాగరికత విలువ ఎల్లప్పుడూ సేవ అని , 'సేవోపరమ ధర్మః' అనే మార్గదర్శక సూత్రం శతాబ్దాలుగా దేశాన్ని నిలబెట్టిందని ఆయన అన్నారు. శ్రీ సత్యసాయి బాబా భౌతికంగా లేకపోయినా , ఆయన శాశ్వతమైన ప్రేమ , సేవ, సార్వత్రిక సోదరభావం సూత్రాలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

బైట్ ... నరేంద్రమోదీ

ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ , కేంద్ర మంత్రులు కె. రామ్మోహన్ నాయుడు, జి. కిషన్ రెడ్డి, భూపతిరాజు శ్రీనివాస వర్మ, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ , క్రికెటర్ సచిన్ టెండూల్కర్ , రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

NSD

**కళా మహోత్సవం:**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 21 న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 2వ భారతీయ కళామహోత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రపతి భవన్ డైరెక్టర్ స్వాతీ షాహి , PRO కుమార్ సమ్రేష్, విలేకరుల సమావేశంలో ఈ విషయం చెప్పారు. ఈసారి పశ్చిమ భారత రాష్ట్రాలైన గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, గోవాతో పాటు డామన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీ కేంద్రపాలిత ప్రాంతాల సాంస్కృతిక , కళా, సాహిత్య, పర్యాటక ప్రదర్శనగా ఈ మహోత్సవం ఉంటుందని చెప్పారు. ప్రజలకు ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నట్లు, అయితే ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉం టుందని పేర్కొన్నారు. రాష్ట్రపతి నిలయం ఎస్టేట్ మేనేజర్ Dr రజనీ ప్రియ మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు.

**బైట్ ... PRO Samresh**

------ MSL

**అమెజాన్**

రాష్ట్రంలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వివిధ వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ ద్వారా అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్లేందుకు అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఈరోజు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి మాట్లాడారు. తెలంగాణలోని ఆడ బిడ్డలకు పుట్టింటి వాళ్లు.. అన్నదమ్ములు సారె చీరె పెట్టడం సాంప్రదాయమని... అలాగే రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డను తోబుట్టువుగా భావించి తమ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి మహిళకు చీర అందిస్తుందని సీఎం అన్నారు.

పీఎన్

**బండి సంజయ్**

దళిత, గిరిజన, ఆదివాసీ అమాయకులను రెచ్చగొట్టి నక్సలైట్లుగా మార్చిన అర్బన్ నక్సలైట్లే వారి చావులకు కూడా బాధ్యత వహించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యం అన్నారు.

బైట్ - బండి సంజయ్ కుమార్

పిటిసి, కరీంనగర్

**జూపల్లి**

ధాన్యం కొనుగోళ్లు రాష్ట్రంలో వేగంగా , సజావుగా కొనసాగుతున్నాయని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మహిళ సమాఖ్య సంఘాల ఆద్వర్యంలోనే వరి ధాన్యం కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు.

పీఎన్

**ఇందిరా గాంధీ**

దేశ మాజీ ప్రధాన మంత్రి , భారతరత్న ఇందిరాగాంధీ జయంతిని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. అలాగే, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు ఇందిరాగాంధీకి నివాళులు అర్పించారు.

డెస్క్

**మేళా**

ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో మిత్రా ఎరీనా ఆటోమొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ చీఫ్ ఒక ప్రకటనలో

తెలియజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ , ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఈ జాబ్ మేళా జరుగుతుందని , 25 టెక్నీషియన్, సర్వీస్ అడ్వైజర్ పోస్టులను భర్తీ చేస్తారని పేర్కొన్నారు. డిగ్రీ పూర్తి చేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు యువతి యువకులు దీనికి అర్హులని వివరించారు. మరిన్ని వివరాలకు 7799884996, 7799464344 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

పీఎన్

**బీమా**

నేత కార్మికులు తక్కువ ప్రీమియంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాల్లో చేరాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా లీడ్ బ్యాంక్ మేనే జర్ ఎన్.మల్లికార్జున్ కోరారు. నేత కార్మికులకు బీమా పథకాలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...

బైట్ - మల్లికార్జున్

పిటిసి, సిరిసిల్ల

**వాతావరణం**

గడిచిన 24 గంటల్లో మెదక్ జిల్లాలో తీవ్రమైన చలిగాలులు వీచాయని , రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో కూడా చలి గాలులు వీచాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది.

పీఎన్

**వయోవృద్ధులు**

వయోవృద్ధులు సమాజానికి మార్గదర్శకులని సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వయోవృద్ధులు మనకు మార్గదర్శకులు అని అన్నారు. వారి అనుభవాలు భవిష్యత్ తరాల నిర్మాణానికి దిక్సూచి లాంటివి అని పేర్కొన్నారు.

పిటిసి, సంగారెడ్డి

**బస్సులు**

ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారత కోసం మరో 449 బస్సులు కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో 600 బస్సులను కొనుగోలు చేసి , మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకివ్వాలని ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో నిర్ణయించింది. మొదటి దశలో 17 జిల్లాల్లోని 151 మండల మహిళా సమాఖ్యల కోసం 151 బస్సులను కొన్నారు.

డెస్క్